

జీడిమెట్లలోని శివ హోమ్ యోగా రీసెర్చ్ సెంటర్‌లో హోలీ సంబరాలు

హోలీ వేడుకలు

నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం హోలీ వేడుకలు నిర్వహించారు. ఒక పక్క మహిళా దినోత్సవ వేడుకలు మరో పక్క హోలీ వేడుకలు జరగడంతో ఈ ప్రాంతమంతా సందడిగా మారింది. ఉత్తర భారతీయులు ఉన్న అపార్‌మెంట్‌లో హోలీ వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కూన శ్రీశైలంగౌడ్ వేడుకల్లో వారితో పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్



హోలీ ఆడుతున్న కూన శ్రీశైలంగౌడ్

రేపటికి ముందడుగు

అటు ఇటు అన్నింటా..
నువ్వే జగమంతా..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేట్ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో మహిళా ఉద్యోగులను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు. అదే విధంగా దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన వేడుకల్లో కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మహిళలను సత్కరించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత పాల్గొని మహిళా ఉద్యోగులతో కేక్ కట్ చేయించారు. – కుత్బుల్లాపూర్



సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న జెడ్సీ మమత



కార్పొరేటర్ గౌరీష్ పారిజాతకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో...



ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో జరిగిన వేడుకల్లో నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డి



అపురూపకాలనీ టీవీఆర్ స్కూల్‌లో చిన్నారుల నృత్య ప్రదర్శన



కార్పొరేటర్ హేమలత సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో..



సుభాష్‌నగర్ శ్రీవివేకానంద విద్యా మందిర్ హైస్కూల్‌లో..



వివిధ విభాగాల అధికారులతో..



ఉపకమిషనర్ మంగతాయారుకు కేక్ తినిపిస్తున్న జోనల్ కమిషనర్ మమత



జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ కార్యాలయం వద్ద..



మహిళా మోర్చా నాయకురాలిని సన్మానిస్తున్న బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి



డ్వాక్రా సంఘాల మహిళలతో కేక్ కట్ చేయిస్తున్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ



బీజేపీ మహిళా నాయకులను సన్మానిస్తున్న కూన శ్రీశైలంగౌడ్



జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో మహిళలను సత్కరిస్తున్న సీఐ పవన్



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్‌రెడ్డి



కొంపల్లి శివశివానీ కళాశాలలో వేడుకలు

క్లుప్తంగా

‘అనుమతి లేకుండా కళాశాల నడుపుతున్నారు’

కుత్బుల్లాపూర్: అకాడమీ పేరుతో జూనియర్ కళాశాలను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఆధ్వర్యంలో బుధవారం మేడ్చల్ విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ... కొంపల్లిలో బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ నుంచి అనుమతులు తీసుకోకుండా ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలను నడుపుతున్నారని అన్నారు. బయట అకాడమీ పేరుతో బోర్డు పెట్టి లోపల 200 మంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారని ఆరోపించారు. ఈ విద్యార్థులను ఔషాపూర్, కీసర ప్రాంతాల్లోని కళాశాలల నుంచి పరీక్షలకు పంపుతున్నారని పేర్కొన్నారు. అధికారులు ఈ విషయమై స్పందించకుంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.

దుష్ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

జీడిమెట్ల: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుపై న్యూస్ చానళ్ల పేరుతో ఫేక్ ఐడీ క్రియేట్ చేసి దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు జీడిమెట్ల పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా జైభారత్, జైతెలంగాణ చానళ్ల పేరుతో ఎమ్మెల్సీ రాజుపై చెడు ప్రచారాన్ని చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలుసుకున్నారు. ఫిర్యాదు చేసిన వారిలో 125 డివిజన్ అధ్యక్షుడు డి.విజయ్‌రెడ్డి, 129వ డివిజన్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు దొడ్ల శ్రీనివాస్, సుంకరి శివ ముదిరాజ్, నాగేష్, విజయ్‌కుమార్, సాయిరెడ్డి, నాగరాజు, రవికిరణ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



జీడిమెట్ల సీఐ పవన్‌కు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అందం.. చందం కలిగిన వర్ణం



ఎస్ఆర్ నాయక్‌నగర్‌లోని ప్రశాంతవనం పార్కులో పసుపు, ఎరుపు వర్ణంతో విరబూసిన పూలు చూపరులను ఆకర్షిస్తున్నాయి. చెట్లకు ఒకో చోట పసుపు, ఎరుపు రంగులతో పూలు పూయడంతో వాకర్స్ ఆ దృశ్యాన్ని తమ ఫోన్లలో బంధిస్తున్నారు. ఏది ఏమైనా మనసును ప్రకృతి ఉల్లాసపరుస్తుందని అనడంలో సందేహం లేదు. – జీడిమెట్ల



న్యాయం జరిగే వరకు మద్దతుగా ఉంటాం

జీడిమెట్ల: సూపర్‌మ్యాక్స్ పరిశ్రమ కార్మికులకు న్యాయం జరిగే వరకు వారికి మద్దతుగా ఉంటానని బీఆర్ఎస్‌కేవీ నాయకులు మదన్‌గౌడ్ అన్నారు. జీడిమెట్ల ఫేజ్–4లోని సూపర్‌మ్యాక్స్ పరిశ్రమ యాజమాన్యం ఎనిమిది నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో వారు పరిశ్రమ వద్ద నిరహారా దీక్షకు కూర్చున్నారు. బుధవారం మదన్‌గౌడ్ కార్మికులతో మాట్లాడి తన కార్మికులకు తనవంతు సంఘీభావం ప్రకటించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... పరిశ్రయ యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. పరిశ్రమపై ఆధార పడిన కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోవాలంటే వెంటనే పరిశ్రమ యాజమాన్యం దిగి వచ్చి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికై న సూపర్‌మ్యాక్స్ పరిశ్రమ యాజమాన్యం కార్మికులక న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున కార్మికులకు మద్దతు ప్రకటించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని మదన్‌గౌడ్ హెచ్చరించారు.



సూపర్‌మ్యాక్స్ పరిశ్రమ వద్ద మాట్లాడుతున్న బీఆర్ఎస్‌కేవీ నేత మధన్‌గౌడ్

ఉద్యమ ద్రోహులకు పదోన్నతులా?

టీజేఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌రెడ్డి

కుత్బుల్లాపూర్: తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్ ప్రభుత్వం సముచిత న్యాయం కల్పించకుండా ద్రోహులకు పదోన్నతులు కల్పిస్తోందని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ సదస్సు పోస్టర్‌ను షాపూర్ నగర్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 10వ తేదీన నగరంలో జరిగే తెలంగాణ సదస్సుకు మేధావులు, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని, దోపిడీలపై చర్చించడంతో పాటు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం కార్యదర్శి మణి, మల్లేష్, అత్రం, రాజు, సుభాష్, జనార్దన్, బలరామ్, బాబురావు, సచిన్ పాల్గొన్నారు.



తెలంగాణ సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అశోక్‌రెడ్డి



సుభాష్‌నగర్: రోడ్డుపై డ్రైనేజీ పొంగిపొర్లడంతో రోడ్డు కాస్తా గుంతలమయంగా మారింది. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్‌పల్లి నుంచి కొంపల్లి వెళ్లేదారిలో డ్రైనేజీ రోడ్డుపై పారుతుండటంతో రోడ్డు పూర్తిగా పాడైపోయింది. రోడ్డుపై నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు గుంతలుగా మారడంతో బహదూర్‌పల్లి నుంచి కొంపల్లి, కొంపల్లి నుంచి బహదూర్‌పల్లి వెళ్లేవారు వేరే రోడ్డుగుండా వెళ్లాల్సి వస్తుందని వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని డ్రైనేజీ, రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని కోరుతున్నారు.

పన్నులు వసూలు చేస్తారు.. వసతులు కల్పించరు

నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు సతీష్

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్‌కు పన్నుల రూపంలో కోట్లాది రూపాయల ఆదాయం లభిస్తున్నా కాలనీలు, బస్తీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఆరోపించారు. నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధి నందనవనం కాలనీలో నెలకొన్న సమస్యలపై బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు చిన్నాభిన్నంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. రూ.44 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను నాసిరకంగా చేయడంతో కొద్ది రోజులకే ఛిద్రమైందన్నారు. కాలనీలోని పది గల్లీల్లో మట్టి రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులకు పట్టడం లేదన్నారు. అదే విధంగా కసండి స్కూల్‌కు వెళ్లే మార్గంలో 40 ఫీట్ల రోడ్డు కబ్జాకు గురైందన్నారు. వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, సెక్రటరీ ప్రసాద్, సీనియర్ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు

కుత్బుల్లాపూర్: తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థి ప్రీతినాయక్ కుటుంబానికి న్యాయం చేయాలని సూరారం శివాలయనగర్‌లోని మహిళా భవనం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సిలివేరు శ్రీనివాస్‌మాదిగ మాట్లాడుతూ... ప్రభుత్వం న్యాయం అందించడంలో ‘అణగారిన వర్గాల మహిళలకు ఒక విధంగా, అగ్రవర్ణాల మహిళలకు మరో విధంగా’ వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రీతినాయక్ మృతికి కారకులైన వారిని శిక్షించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ఈ విషయంలో కల్పించుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ వైస్ ప్రెసిడెంట్ కాటం దేవయ్య, సంఘీ మహేష్, మట్ట నర్సింహులు, సాంబరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



సూరారం శివాలయనగర్‌లో నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు